RNI NO. TELTEL/2022/83470
manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మల్లె నాగిరెడ్డి




## జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో మనోళ్లదే హవా




## పోలీసు యాప్‌ల హ్యాకర్ 20 ఏళ్ల విద్యార్థి!

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 2. సంచిక :263 ఆదివారం 10 జూన్ 2024 పేజీలు 8 వెల: రూ. 1.00 epaper.manasakshi.in



## 72 మందితో కొలువుదీరిన కేంద్ర మంత్రివర్గం

# మోదీ అనే నేను..

- షా, రాజ్‌నాథ్, నిర్మల, గడ్కరీ, జైశంకర్ కొనసాగింపు
- ఆంధ్రప్రదేశ్‌కు 3, తెలంగాణకు 2 పదవులు
- కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌లకు కేబినెట్ పదవులు
- బండి, పెమ్మసాని, వర్మలకు సహాయ బెర్తులు
- యూపీకి 9, బిహార్‌కు 8, మహారాష్ట్రకు 6 బెర్తులు
- గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్తాన్‌లకు ఐదేసి స్థానాలు
- 30 కేబినెట్, 5 స్వతంత్ర, 36 మంది సహాయ మంత్రులు
- 11 బెర్తులతో ఎన్డీఏ భాగస్వాములకు సముచిత ప్రాధాన్యం



## ప్రధానిగా నరేంద్రుని ప్రమాణస్వీకారం వరుసగా మూడోసారి

న్యూఢిల్లీ: స్వతంత్ర భారత రాజకీయాల్లో అరుదైన ఘట్టం ఆవిష్కృతమైంది. దేశ ప్రధానిగా నరేంద్ర దామోదర్ దాస్ మోదీ వరుసగా మూడోసారి బాధ్యతలు చేపట్టారు. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత ఈ ఘనత సాధించిన నాయకునిగా రికార్డులకెక్కారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము 73 ఏళ్ల మోదీతో ప్రధానిగా ప్రమాణంచేయించారు. ఆయన దైవసాక్షిగా ప్రమాణస్వీకారం చేశారు. ఆదివారం రాత్రి ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అన్ని రంగాలకూ చెందిన అతిరథ మహారథుల సమక్షంలో కార్యక్రమం 155 నిమిషాల పాటు అత్యంత వేడుకగా జరిగింది.

మోదీ సహా 72 మందితో పూర్తిస్థాయి నూతన కేంద్ర మంత్రివర్గం కూడా ఈ సందర్భంగా కొలువుదీరింది. 30 మందితో కేబినెట్ మంత్రులుగా, ఐదుగురితో స్వతంత్ర, 36 మందితో సహాయ మంత్రులుగా రాష్ట్రపతి ప్రమాణస్వీకారం చేయించారు. బీజేపీకి పూర్తి మెజారిటీ రాని నేపథ్యంలో ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా మారిన ఎన్డీఏ మిత్రపక్షాలకు మంత్రివర్గంలో 11 బెర్తులతో సముచిత ప్రాధాన్యం దక్కింది. బీజేపీ నుంచి రాజ్‌నాథ్‌సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ, జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్, ఎస్.జైశంకర్ వంటి అతిరథులతో పాటు మిత్రపక్షాల నుంచి కింజరాపు రామ్మోహన్ నాయుడు (టీడీపీ), లలన్‌సింగ్ (జేడీయూ), చిరాగ్ పాస్వాన్ (ఎల్జేపీ), హెచ్.డి.కుమారస్వామి (జేడీఎస్) తదితరులు ప్రమాణస్వీకారం చేసిన ప్రముఖుల్లో ఉన్నారు.

ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, జేడీ(యూ) చీఫ్, బిహార్ సీఎం నితీశ్ కుమార్ తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కార్యక్రమంలో పాల్గొనగా తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీతో పాటు పలు విపక్షాలు గైర్హాజరవడం విశేషం. 140 కోట్ల మంది భారతీయులకు మరోసారి సేవ చేయబోతున్నందుకు చాలా ఆనందంగా ఉందని కార్యక్రమం అనంతరం మోదీ పేర్కొన్నారు.

"నూతన మంత్రివర్గ సహచరులతో కలిసి ప్రగతి పథంలో దేశాన్ని నూతన శిఖరాలకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పని చేస్తా. అనుభవం, యువత కలబోతగా కొత్త మంత్రివర్గం అలరారుతోంది. ప్రజల జీవితాలను మెరుగు పరిచేందుకు నిరంతరం శ్రమిస్తాం" అంటూ ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. నూతన మంత్రులకు శాఖల కేటాయింపు సోమవారం జరిగే అవకాశముంది.

### ఆరుగురు మాజీ సీఎంలు

మోదీ 3.0 మంత్రివర్గం పలు విశేషాల సమాహారంగా రూపుదిద్దుకుంది. బీజేపీ అధ్యక్షుడు నడ్డా ఐదేళ్ల విరామం తర్వాత కేంద్ర మంత్రివర్గంలోకి అడుగు పెట్టారు. మాజీ సీఎంలు శివరాజ్‌సింగ్ చౌహాన్, కుమారస్వామిలకు తొలిసారి కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కింది. వారితో పాటు నూతన మంత్రివర్గంలో 33 మంది కొత్త ముఖాలున్నాయి. శివరాజ్, కుమారస్వామి, రాజ్‌నాథ్‌సింగ్, మనోహర్‌లాల్ ఖట్టర్, సర్బానంద సోనోవాల్, జితిన్‌రాం మాంఝీ రూపంలో నూతన మంత్రివర్గంలో ఆరుగురు మాజీ సీఎంలుండటం విశేషం! 43 మందికి మూడుసార్ల కంటే ఎక్కువగా కేంద్ర మంత్రులుగా చేసిన అనుభవముంది.

### యూపీకి అత్యధికంగా 9 బెర్తులు

కేంద్ర మంత్రివర్గంలో ఉత్తరప్రదేశ్‌కు అత్యధికంగా 9 స్థానాలు దక్కాయి. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలున్న కీలకమైన బిహార్‌కు ఏకంగా 8 బెర్తులు దక్కాయి! ఈ ఏడాదే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న మహారాష్ట్రకు కూడా ఆరు బెర్తులు లభించాయి.

## ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహిస్తుంది



- నాలుగైదింటిని ఒక సాంకేతిక బృందానికి అప్పగించే యోచన
- ఒకట్రెండు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తాం
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటన

హుజూర్‌నగర్:రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నిర్ణయించినట్లు నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నాలుగు, ఐదు పథకాలను ముగ్గురితో కూడిన సాంకేతిక బృందానికి అప్పగిస్తామన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో ఆదివారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం... కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. "అధికారంలోకి రాకముందు ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని ఉమ్మడి నల్గొండ జిల్లాలో కేసీఆర్ పాదయాత్ర చేశారు. కానీ, పదేళ్లు అధికారంలో ఉన్నా ఆ ఊసే ఎత్తలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని నిర్ణయించాం. రైతు కమిటీలకు అప్పగిస్తే... సాంకేతిక సమస్యలు వచ్చినప్పుడు వెంటనే మరమ్మతులు చేయించడంలేదు. వాటిని బాగు చేయడానికి ఏళ్ల సమయం పడుతోంది. ఫలితంగా పథకాలు పూర్తి సామర్థ్యం మేరకు పనిచేయడం లేదు. అందుకే ప్రతి నాలుగైదు ఎత్తిపోతలకు ఒక ఫిట్టర్, ఆపరేటర్, ఎలక్ట్రీషియన్‌ను తాత్కాలిక పద్ధతిలో నియమించాలని నిర్ణయించాం. ఈ ప్రత్యేక సాంకేతిక బృందాల జీతభత్యాలను ప్రభుత్వమే భరిస్తుంది. తొలుత దీన్ని ప్రయోగాత్మకంగా ఒకటి, రెండు జిల్లాల్లో అమలు చేస్తాం. దీనివల్ల ఆయా ఎత్తిపోతల పథకాలు పూర్తిస్థాయిలో పనిచేసి మొత్తం ఆయకట్టుకే కాకుండా అదనపు ఆయకట్టుకు సైతం నీరు అందించేందుకు అవకాశం ఏర్పడుతుంది. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులను త్వరలోనే ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించింది. అలాగే అన్ని రేషన్ కార్డులకు సన్నబియ్యం ఇవ్వాలనే యోచన కూడా చేస్తున్నాం" అని మంత్రి ఉత్తమ్ వివరించారు.




## టీమిండియా అద్భుత విజయం

మునివేళ్లపై నిలబెట్టే టెన్షన్.. భారత్ వర్సెస్ పాకిస్థాన్ మధ్య క్రికెట్ మ్యాచ్ అంటే ఎలా ఉండాలో అచ్చం అలానే అసలు సిసలైన క్రికెట్ మజాను అందించే మ్యాచ్ ఆవిష్కృతమైంది.

- ఉత్కంఠభరిత పోరులో 6 పరుగుల తేడాతో గెలుపు
- 119 పరుగుల స్వల్ప స్కోరును కాపాడుకున్న భారత్
- లక్ష్య ఛేదనలో 113 పరుగులకే పరిమితమైన దాయాది పాక్
- అదరగొట్టిన భారత బౌలర్లు
- 3 కీలకమైన వికెట్లు పడగొట్టి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు గెలుచుకున్న జస్ప్రీత్ బుమ్రా
- అదే నరాలు తెగే ఉత్కంఠ..

## రైతుల ఖాతాల్లో రూ.10,355 కోట్లు

యాసంగి సీజన్లో రాష్ట్రవ్యాప్తంగా 7,178 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయగా, 6,345 కేంద్రాల ద్వారా 47.07 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు జరిగాయని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది.

- ధాన్యం అమ్మిన మూడు రోజుల్లోనే నగదు జమ
- వెల్లడించిన రాష్ట్ర ప్రభుత్వం



హైదరాబాద్: యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 7,178 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయగా, 6,345 కేంద్రాల ద్వారా 47.07 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు జరిగాయని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ధాన్యం విక్రయించిన 8,35,109 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.10,355.18 కోట్లు జమచేసినట్టు వెల్లడించింది. వడ్లు అమ్మిన మూడు రోజుల్లోనే డబ్బు ఖాతాలో వేసినట్టు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈసారి ధాన్యం సేకరణలో జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, మెదక్, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, సిద్దిపేట, సిరిసిల్ల, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, నిర్మల్, మంచిర్యాల, జనగామ జిల్లాలు ముందంజలో ఉన్నాయని తెలిపింది.

'గత ప్రభుత్వ హయాంలో ఏప్రిల్‌లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యేవి. ఈసారి దాదాపు రెండు వారాల ముందుగా మార్చి 25 నుంచే ప్రారంభించాం. జూన్ 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా 47.07 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు జరిగాయి. రాష్ట్రంలో చాలాచోట్ల సేకరణ ప్రక్రియ పూర్తయింది. మరో 10 రోజులపాటు కేంద్రాలకు ధాన్యం వచ్చే అవకాశం ఉందని పౌరసరఫరాల శాఖ అంచనా వేస్తోంది. ఆలస్యంగా పంటలు వేసిన రైతులకు ఇబ్బంది తలెత్తకుండా నెలాఖరు వరకు అవసరమైన చోట్ల కేంద్రాలు తెరిచి ఉంచాలని ఆదేశాలు జారీ చేశామని' వివరించింది. యాసంగి సీజన్‌లో దాదాపు 75.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు జరుగుతాయని పౌరసరఫరాల శాఖ తొలుత అంచనా వేసిందని, మార్కెట్లో మద్దతు ధర కంటే ఎక్కువ సొమ్ము లభించడం, ప్రైవేటు వ్యాపారులు పోటీ పడి మంచి ధరకు కొనుగోలు చేయడం వల్ల అంచనా వేసిన విధంగా ధాన్యం రాలేదని' సర్కారు వివరించింది.




# టీమిండియా అద్భుత విజయం

మునివేళ్లపై నిలబెట్టే టెన్షన్.. భారత్ వర్సెస్ పాకిస్థాన్ మధ్య క్రికెట్ మ్యాచ్ అంటేఎలా ఉండాలో అచ్చం అలానే అసలు సిసలైన క్రికెట్ మజాను అందించే మ్యాచ్ఆవిష్కృతమైంది. టీ20 వరల్డ్ కప్ 2024లో పాకిస్థాన్‌పై టీమిండియా అద్భుత ప్రదర్శన చేసింది. దాయాది దేశం చారిత్రాత్మక విజయాన్ని లిఖించింది. ఆదివారం న్యూయార్క్ వేదికగా జరిగిన ఉత్కంఠ భరిత పోరులో 6 పరుగుల తేడాతో పాక్‌ను మట్టికరిపించింది. 120 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల కోల్పోయి 113 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత బౌలర్లు అద్భుతంగా చెలరేగడంతో టీమిండియా 6 పరుగుల తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది. 3 కీలక వికెట్లతో చెలరేగిన స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

గెలుపు అవకాశాలు 8 శాతమే..అయినా వదల్లేదు..

120 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ బ్యాటర్లు ఆది నుంచి ఆచితూచి బ్యాటింగ్ చేశారు. పరుగులు తక్కువగానే ఉన్నప్పటికీ వికెట్లు కోల్పోకుండా ఆడారు. 11.5 ఓవర్లలో 71/2 స్కోర్‌తో పాకిస్థాన్ పటిష్టమైన స్థితిలో నిలిచింది. మ్యాచ్ ప్రిడిక్షన్ ప్రకారం గెలుపు అవకాశాలు భారత్‌కు 8 శాతం, పాకిస్థాన్‌కు 92 శాతంగా ఉన్నాయి. దీంతో పాక్ గెలుపు ఇక సునాయాసమేనని అనిపించింది. కానీ భారత బౌలర్లు పట్టు వదలకుండా ఆత్మవిశ్వాసంతో ఆడారు. కీలక సమయంలో వికెట్లు తీసి.. పరుగులు నియంత్రించి మ్యాచ్ విజయం కోసం రేసులోకి వచ్చారు. చివరకు ఉత్కంఠ భరిత విజయాన్ని అందుకున్నారు.

భారత బౌలర్లలో బుమ్రాతో పాటు మిగతా బౌలర్లు కూడా అదరగొట్టారు. ముఖ్యంగా 4 ఓవర్లు వేసిన హార్దిక్ పాండ్యా 24 పరుగులు మాత్రమే చేసి కీలక దశలో 2 ముఖ్యమైన వికెట్లు తీశాడు. అర్షదీప్ సింగ్, అక్షర్ పటేల్ చెరో వికెట్ తీశారు.

## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు పటిష్ట భద్రత

**పరీక్ష కేంద్రాలను సందర్శించి, భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్9,(మన సాక్షి)**



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహిస్తున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతగా ఎలాంటి సంఘటనలు జరగకుండ భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. గ్రూప్-1 ప్రిలిమినరీ వ్రాత పరీక్షకు 7692 మంది అభ్యర్థులు 22 పరీక్ష కేంద్రాల్లో పరీక్షకు హాజరు కావడం జరుగుతుందిని సుదూర ప్రాంతాల నుండి పరీక్ష వ్రాసేందుకు వచ్చిన అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సరయిన సమయంలో చేరుకోనేందుకుగాను జిల్లా పోలీసుల అధ్వర్యంలో అన్ని ఏర్పట్లను ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని ఇతర శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరీక్షను ఎలాంటి అవాంతరాలు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు.జిల్లా ఎస్పీ వెంట అదనపు ఎస్పీ వినోద్ కుమార్ డిఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత....

**రంగారెడ్డి జిల్లా, మాడ్గుల, జూన్ 09: మన సాక్షి :**



మండలంలోని నాగిళ్ల గ్రామానికి చెందిన పాలకూర్ల శ్రీనివాస్ గౌడ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృత్యువాత పడ్డాడు. అనారోగ్యంతో మృతి చెందిన పాలకూర్ల శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులను ఆదివారం టిఆర్ఎస్ నాయకులు పాలకూర్ల రాజు గౌడ్ పరామర్శించి ఓదార్చారు. రాజు గౌడ్ తన వ్యక్తిగతంగా మృతుడి కుటుంబ సభ్యులకు రూ.3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగిళ్ల ఎంపీటీసీ సభ్యులు పాలకూర్ల నారమ్మ బాలరాజ్ గౌడ్, గ్రామ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు పాలకూర్ల శంకర్ గౌడ్, వార్డు సభ్యులు వెంకటయ్య గౌడ్,గౌడ సంఘం నాయకులు వెంకటయ్య గౌడ్,సత్యనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 9, మనసాక్షి ,**



ఈ రోజు ఉదయం 10 గంటల నుండి ప్రారంభమైన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నేపథ్యంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అబ్దుల్ కలాం కళాశాల నందు ఏర్పాటు చేయబడిన పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు.అక్కడ విధులలో ఉన్న అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.కొత్తగూడెం,పాల్వంచలోని 21 పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా ఈ పరీక్ష కొనసాగుతుందని తెలిపారు.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ను అమలు చేస్తూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

## బీడీ టేకేదార్ నూతన కార్యవర్గం ఎన్నిక..

**జగిత్యాల జిల్లా ప్రతినిధి,జూన్9(మన సాక్షి)**



మల్లాపూర్ మండల కేంద్రంలోని స్థానిక వెంకటేశ్వర స్వామి గుడి లో జరిగిన మల్లాపూర్ ఎస్ జె,ఎస్పీ ఫ్యామిలీ ట్రస్ట్ బీడీ టేకేదార్ల సమావేశంలో బీడీ టేకేదార్ల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మిట్టపెల్లి దివాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా సిరిపురపు భూమేశ్వర్, ఉపాధ్యక్షులుగా జిందం సత్యనారాయణ, కోశాధికారిగా సిరిపురపు ఆనంద్, ప్రధాన కార్యదర్సులుగా సిరిపురపు రాజేష్ కుమార్, ఎలిశెట్టి లింగేశ్వర్, ప్రచార కార్యదర్శి గా సంకె వివేక్ లను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ బీడీ టేకేదార్లకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటూ,సమస్యల పరిష్కరానికి కృషి చేస్తా అని తెలిపారు,ఈ సమావేశం లో వివిధ గ్రామ టేకేదార్లు పాల్గొన్నారు

## సబ్బుబిళ్ళ మీద రామోజీరావు చిత్రం

**గజ్వేల్,జూన్09,మనసాక్షి**




అక్షర యోధుడు రామోజీరావు చిత్రాన్ని సబ్బుబిళ్ళ మీద అద్భుతంగా చిత్రించి ఘన నివాళులు అర్పించారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక,అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రింది స్థాయి నుండి ఉన్నత శిఖరాలకు ఎదిగి,అక్షరాన్ని ఆయుధం గా మలిచి,సమాజ శ్రేయస్సుకు నిరంతరం పరితపించిన మహా వ్యక్తి రామోజీరావు అన్నారు.ప్రజల పక్షాన నిలిచి సేవే లక్ష్యంగా ఆపన్న హస్తం కోసం ఎదురుచూసిన వారికి అండగా నిలిచాడన్నాడు.ప్రతి రంగంలో తనదైన ముద్ర వేసిన గొప్పవ్యక్తి రామోజీరావు అన్నారు.

# జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో మనోళ్లదే హవా



హైదరాబాద్: అత్యంత కఠినమైన పరీక్షల్లో ఒకటిగా భావించే జేఈఈ అడ్వాన్స్‌డ్ ర్యాంకుల్లో తెలుగు విద్యార్థులు మరోసారి సత్తాచాటారు. తొలి 10లో నాలుగింటిని సొంతం చేసుకున్నారు. గత నెల 26న జరిగిన అడ్వాన్స్‌డ్ పరీక్ష ఫలితాలను ఐఐటీ మద్రాస్ ఆదివారం విడుదల చేసింది. ఇందులో కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన భోగలపల్లి సందేశ్ 360 మార్కులకు 338 సాధించి మూడో ర్యాంకు దక్కించుకున్నాడు. అనంతపురానికి చెందిన పుట్టి కుశాల్‌కుమార్ 334 మార్కులతో అయిదో ర్యాంకు, విజయవాడలో చదువుతున్న కర్నూలు జిల్లా విద్యార్థి కోడూరు తేజేశ్వర్ 331 మార్కులతో 8వ ర్యాంకు, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన అల్లడబోయిన సిద్విక్ సుహాస్ 329 మార్కులతో 10వ ర్యాంకు కైవసం చేసుకున్నాడు. వీరిలో భోగలపల్లి సందేశ్, పుట్టి కుశాల్‌కుమార్, సిద్విక్ సుహాస్‌లు గత కొద్ది సంవత్సరాలుగా హైదరాబాద్‌లోనే చదువుతున్నారు.

కౌన్సెలింగ్‌కు 48,248 మంది

ఈసారి జేఈఈ మెయిన్‌లో కనీస మార్కులు సాధించి ఉత్తీర్ణులైన 2.50 లక్షల మందిలో 1,80,200 మంది అడ్వాన్స్‌డ్ పరీక్ష రాశారు. రిజర్వేషన్ల ప్రకారం కటాఫ్ మార్కుల ఆధారంగా జోసా కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు 48,248 మందికి అర్హత కల్పించారు. వారు మాత్రమే ఐఐటీల్లో సీట్లు పొందేందుకు అర్హులు. వారిలో 40,284 మంది అబ్బాయిలు, 7,964 మంది అమ్మాయిలున్నారు. గత ఏడాది మొత్తం 43,773 మంది అర్హత సాధించారు. ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ఐటీలు, ఇతర కేంద్ర విద్యా సంస్థల్లో ప్రవేశానికి సంయుక్తంగా నిర్వహించే జోసా కౌన్సెలింగ్ ప్రక్రియ సోమవారం నుంచి మొదలవుతుంది. మొత్తం అయిదు విడతల కౌన్సెలింగ్ ద్వారా బీటెక్ సీట్లు భర్తీ చేస్తారు. జేఈఈ మెయిన్ ర్యాంకులతో ఎన్ఐటీలు, ట్రిపుల్ఐటీల్లో ప్రవేశాలు పొందొచ్చు.

కటాఫ్ మార్కులు పైపైకి...

ఈసారి కటాఫ్ మార్కులు భారీగా పెరిగాయి. 2021లో జనరల్ కేటగిరీలో (360 మార్కులకు) 63, 2022లో 55, 2023లో 86 కటాఫ్ మార్కులుగా ఉన్నాయి. ఈసారి కటాఫ్ మార్కులు 109కి పెరిగాయి. 2017లో 366 మార్కులకు 128ని కటాఫ్‌గా నిర్ణయించారు. ఆ తర్వాత అత్యధిక కటాఫ్ ఈసారే. ప్రస్తుతం ఓబీసీలకు 98, ఈడబ్ల్యూఎస్‌కు 98, ఎస్సీ, ఎస్టీలకు 54 మార్కులను కటాఫ్‌గా నిర్దేశించారు. ఆ మార్కులు సాధించిన వారు మాత్రమే జోసా కౌన్సెలింగ్ ద్వారా ఐఐటీల్లో సీట్లు పొందేందుకు పోటీపడాల్సి ఉంటుంది. "తుది కీలో పేపర్-1, 2లో ఒక్కో ప్రశ్నకు జవాబులు మార్చారు. పేపర్-2లో ఒక ప్రశ్నను తొలగించి అందరికీ మార్కులు కలిపారు" అని శ్రీచైతన్య ఐఐటీ జాతీయ డీన్ ఎం.ఉమాశంకర్ తెలిపారు. పేపర్-1 సులభంగా ఉండటంతో విద్యార్థులు మంచి స్కోర్ సాధించారని, దానివల్ల ఈసారి కటాఫ్ మార్కులు పెరిగాయని పేర్కొన్నారు. గతంలో 285 మార్కులకు 100లోపు ర్యాంకులు వచ్చాయని, ఈసారి 300పైన మార్కులు వచ్చిన వారికే అది సాధ్యమైందని చెప్పారు.

అర్హుల్లో 7-8 వేల మంది తెలుగు విద్యార్థులు

జేఈఈ అడ్వాన్స్‌డ్ మొదటి 100 ర్యాంకర్లలో 25 మంది ఐఐటీ మద్రాస్ జోన్ విద్యార్థులు ఉన్నారు. వారిలో 20 మంది వరకు తెలుగు విద్యార్థులు ఉండటం ఖాయమని నిపుణులు స్పష్టంచేస్తున్నారు. 500ల ర్యాంకుల్లోపు 145 మంది మద్రాస్ జోన్ విద్యార్థులు ఉండగా.. వారిలో కనీసం 100 మంది ఏపీ, తెలంగాణ వారు ఉంటారని చెబుతున్నారు. మద్రాస్ జోన్‌లో కౌన్సెలింగ్‌కు అర్హత పొందిన మొత్తం 11,180 మందిలో తెలుగు రాష్ట్రాల వారు సుమారు 7 వేల నుంచి 8 వేల మంది వరకు ఉంటారని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఐఐటీల్లో ఏటా 18-20 శాతం మంది తెలుగు విద్యార్థులు సీట్లు సాధిస్తున్నారు.

# పోలీసు యాప్‌ల హ్యాకర్ 20 ఏళ్ల విద్యార్థి!



హైదరాబాద్: పోలీసు యాప్‌లను హ్యాక్ చేసి, అందులోని డేటాను విక్రయానికి పెట్టిన నిందితుడిని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టీజీసీఎస్‌బీ) ఎట్టకేలకు పట్టుకుంది. హ్యాకర్ దిల్లీలో ఉంటున్న విద్యార్థి జతిన్‌కుమార్(20)గా గుర్తించి శనివారం అక్కడకు వెళ్లి అరెస్టు చేసింది. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం ఝూన్సీకి చెందిన జతిన్ గ్రేటర్ నొయిడాలో ఉంటూ చదువుకుంటున్నాడు. తెలంగాణ పోలీసుశాఖకు చెందిన 'హ్యాక్ఐ' యాప్‌ను గుర్తుతెలియని వ్యక్తి హ్యాక్ చేసినట్లు టీజీసీఎస్‌బీ ఇటీవలే కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసు దర్యాప్తులో ఉండగానే తెలంగాణ పోలీసుశాఖకే చెందిన 'టీఎస్‌కాప్' యాప్, 'ఎస్ఎంఎస్ సర్వీసెస్'లోని డేటాను కూడా అదే హ్యాకర్ దొంగిలించినట్లు వెల్లడైంది. ఈ క్రమంలో ఆ డేటాను 150 అమెరికన్ డాలర్లకు విక్రయిస్తామంటూ అంతర్జాలంలో ప్రత్యక్షమవడం కలకలం రేపింది. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన పోలీసులు హ్యాకర్‌ను పట్టుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పోలీసుల డేటాను కొనుగోలు చేయదలిచినవారు తమను సంప్రదించాలంటూ హ్యాకర్ రెండు టెలిగ్రామ్ ఐడీలను అంతర్జాలంలో పొందుపరిచాడు. తనను పోలీసులు గుర్తించకుండా పలు జాగ్రత్తలు తీసుకున్నాడు. అయితే టీజీసీఎస్‌బీ పోలీసులు సోషల్ ఇంజినీరింగ్ విధానాన్ని వినియోగించి హ్యాకర్ జతిన్‌కుమార్ దిల్లీలో ఉన్నట్లు గుర్తించి అరెస్టు చేసింది. అక్కడి న్యాయస్థానంలో హాజరుపరిచిన అనంతరం ట్రాన్సిట్ రిమాండుపై హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. విచారణ క్రమంలో నిందితుడు గతంలోనూ ఈ తరహా సైబర్ నేరాలకు పాల్పడినట్లు తేలింది. ఆధార్‌తోపాటు మరికొన్ని కీలక ఏజెన్సీల డేటాను లీక్ చేసినట్లు గుర్తించారు. బ్యూరో డైరెక్టర్ శిఖా గోయెల్ పర్యవేక్షణలో తక్కువ సమయంలో కేసును పరిష్కరించినందుకు ఎస్పీలు భాస్కరన్, విశ్వజిత్ కంపాటి, డీఎస్పీలు కేవీఎం ప్రసాద్, సంపత్, ఇన్‌స్పెక్టర్ ఆశిష్‌రెడ్డి, కానిస్టేబుల్ సురేశ్‌ను డీజీపీ రవిగుప్తా అభినందించారు. పోలీసుశాఖకు చెందిన యాప్‌లు హ్యాక్ అయినా వినియోగదారుల సున్నిత, ఆర్థిక డేటాకు వచ్చిన ఇబ్బందేమీ లేదని డీజీపీ ఒక ప్రకటనలో వెల్లడించారు. తప్పుడు ప్రచారం ద్వారా దర్యాప్తు ప్రక్రియకు ఆటంకం కలిగించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# 24 గంటలు.. 55 వేల మంది
# ముగిసిన చేప ప్రసాదం పంపిణీ



హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో చేప ప్రసాదం వేస్తున్న బత్తిని కుటుంబసభ్యులు

అబిడ్స్: మృగశిర కార్తెను పురస్కరించుకొని హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో బత్తిని కుటుంబసభ్యులు చేపట్టిన చేప ప్రసాదం పంపిణీ ఆదివారం ఉదయం ముగిసింది. 24 గంటల పాటు కొనసాగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, బిహార్, ఒడిశా, యూపీ, ఛత్తీస్‌గఢ్, హరియాణా తదితర రాష్ట్రాలకు చెందిన 55,440 మంది ఉబ్బసం వ్యాధిగ్రస్థులు చేప ప్రసాదం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. మైదానంలో పంపిణీ ముగియడంతో బత్తిని సోదరులు హైదరాబాద్ దూద్‌బౌలిలోని వారి ఇంట్లో పంపిణీ చేస్తున్నారు.

# ఆయిల్ ఫామ్ హబ్ గా " సిద్దిపేట "..!




దుబ్బాక, జూన్ 9, మనసాక్షి:

## ఆయిల్ ఫామ్ తో అధిక దిగుబడుదులు
## ప్రథమ స్థానం సిద్దిపేట... రెండో స్థానం ఖమ్మం
## మాజీ మంత్రి హరీష్ రావు

సిద్దిపేట ప్రాంతం ఆయిల్ ఫామ్ హబ్ గా మారనుందని, రెండో స్థానంలో ఖమ్మం జిల్లా ఉందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఆదివారం ఆయిల్ ఫామ్ పంటలను పరిశీలించారు. జిల్లాలో పలు గ్రామాల్లో ఆయిల్ ఫామ్ మొట్ట మొదటి క్రాఫ్ కటింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు... జిల్లాలో11,268 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగుతో మన జిల్లా, ఖమ్మం తరవాత రెండో స్థానంలో ఉన్నామన్నారు. ఆయిల్ ఫామ్ బీజం వేసింది ఇక్కడేనని ఫ్యాక్టరీ ఇక్కడే రావడం సంతోషంగా ఉందన్నారు.
ఆయిల్ ఫామ్ సాగులో సిద్దిపేట ఆదర్శంగా నిలిచిందని, కోనసీమ గా ఈ ప్రాంతం మారుతుందన్నారు. మన దేశంలో 40శాతం మాత్రమే ఉత్పత్తి అవుతుండ గా , 60 శాతం దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు. ఆయిల్ ఫామ్ పంట అంటే చాల మంది రైతుల్లో అనుమానాలు ఉండేవన్నారు. ఖమ్మం సహా ఏపీలోని ప్రాంతాల్లో రైతులు ఈ పంట వల్ల లాభాలు పొందుతున్నారన్నారు.
మన రాష్ట్రంలో కూడా రైతులు లాభం పొందాలని ఇక్కడ ప్రారంభం చేశామన్నారు. ఆయిల్ ఫామ్ ప్రకృతి ప్రసాదించిన వరమని, రైతులు ఎదగడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయాన్ని చిన్న చూపు చూస్తున్నదని అన్నారు. అన్ని రకాల పంటలకు రూ. 500 బోనస్ ఇవ్వాల్సిందేనన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రామసముద్రం,జూన్ 09, మన సాక్షి:

రామసముద్రం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 19 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో ఆత్మీయంగా పలుకరించుకుని విందు, వినోదాలతో సాయంత్రం వరకు సందడిగా గడిపారు. నాటి ఉపాధ్యాయులు హెచ్ఎంలు, జయప్రద,శ్రీరాములు రెడ్డి, సోము, నారాయణ, కృష్ణప్ప,పూర్వ విద్యార్థులు సన్మానించారు.పూర్వ విద్యార్థులు గణేష్, వినోద్, సుకుమార్,అనిల్ బాలాజీ, చంద్రహాసన్, తదితరులు పాల్గొన్నారు.

# రావి ఆకుపై మోదీ 3.0 చిత్రాలు

కంగ్టి, జూన్ 09, మన సాక్షి :-



మూడు సార్లు ముఖ్యమంత్రిగా, మూడో మారు ప్రధాన మంత్రిగా పదవి బాధ్యతలు చేపడుతున్న నరేంద్ర మోడీ చరిత్ర పుటల్లో ఎక్కారు. గ్లోబల్ లీడర్ రాజకీయాల్లో ఓటమి ఎరుగని నాయకుడు, ఆదివారం ఢిల్లీలో 3వ సారి భారత ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న నరేంద్ర మోదికి సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌కు చెందిన డి లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్ శుభాకాంక్షలు చెప్పారు. రావి ఆకులపై ఆయన చిత్రాలు రూపొందించి అభిమానాన్ని చాటుకున్నాడు.

# బిజెపి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు.

నారాయణపేట టౌన్, జూన్ 09 మనసాక్షి :-



జిల్లా కేంద్రంలో నరేంద్ర మోడీ 3.0 స్వీకారోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణపేట పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సత్యనారాయణ చౌరస్తాలో ఘనంగా విజయోత్సవాలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య ఆధ్వర్యంలో చౌరస్తాలో కార్యక్రమాన్ని ప్రారంభించగా ప్రముఖ చిత్రకారుడు సీతు ఆర్టిస్ట్ చేసిన కుంచెలు నరేంద్ర మోడీ బొమ్మను రాష్ట్ర నాయకుడు నాగు రావు నామాజి ఆవిష్కరిం చారు. బిజెపి జిల్లా నాయకులు బాణాసంచా కాల్చి పేల్చి మిఠాయిలను పంపిణీ చేశారు. సందర్భంగా నగురావు నామాజీ మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధిగాంచిన భారత ప్రధాని నరేంద్ర మోడీ జవహర్లాల్ నెహ్రూ రికార్డును సమము చేసి ముచ్చటగా మూడోసారి మోడీ ప్రమాణ స్వీకారం చేశారన్నారు. ప్రభుత్వ వ్యతిరేకతను కూడా అధికమించి భారీ మెజార్టీతో ఎన్డీఏ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినందుకు దీనికి కారణభూతులైన భాజపా కార్యకర్తలు దీన్ని పూర్తిగా ఆస్వాదించాలని ఈ సందర్భంగా ఓట్లేసిన బూతులవారీగా ఓటర్లను ప్రజలను మరింత దగ్గర తీసుకొని వారి సమస్యల సాధన కొరకు పనిచేసి రాబోయే స్థానిక పంచాయతీ, మున్సి పాలిటీ, ఎంపీటీసీ ఎన్నికల్లో బిజెపి పార్టీకి భారీ విజయాన్ని చేకూర్చాలని భాజపా జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు నామాజి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్, నియోజకవర్గ కన్వీనర్ జీకే నర్సింహులు యాదవ్, కోశాధికారి బిల్డర్ వెంకటరములు , కౌన్సిలర్ రమేష్, దళిత మోర్చా రాష్ట్ర నాయకుడు విజయకుమార్, రైతు నాయకులు అనంతరెడ్డి, వెంకట్ నారాయణ చలపతి, లక్ష్మీకాంత్ ఎల్ఐసి, సంతోష్ కుమార్, జంగం శేఖర్ పాల్గొన్నారు.

# జూలై 7న మాదిగల కవాతును విజయవంతం చెయ్యాలి.

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కర్రెప్ప.

నారాయణపేట టౌన్, జూన్ 09 మనసాక్షి :-



ఎమ్మార్పీఎస్ వియవస్తాపక దినోత్సవం సందర్భంగా జూలై7 న వేలాది మందితో వరంగల్ లో భారీ మార్చ్ నిర్వహిస్తున్నట్లు నారాయణపేట జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కరెప్ప అలియాస్ కళ్యాణ్ తెలిపారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళ భవనంలో ఆదివారం ఎమ్మార్పీఎస్,ఎం ఈ ఎస్ ,ఎం ఎస్ పి ఉపకులాల అనుబంధ సంఘాల జిల్లా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కర్రెప్ప అలియాస్ కళ్యాణ్ మాదిగ మాట్లాడుతూ జూలై 7 న ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ లో జరిగే మాదిగల కవాతును విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కవాతు మాదిగల ఆత్మగౌరవనికి ప్రతీకగా ప్రతి ఒక మాదిగ చూడాలని, లక్షలాది మంది మాదిగలు ఈ కవాతుకు హాజరై విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు.అలాగేఎంపీ డి కే. అరుణమ్మ గెలుపులో ఎమ్మార్పీఎస్ పాత్ర, మాదిగల పాత్ర ఉన్నందుకు గర్వపడుతున్నామని అన్నారు.ఎంపి డి కే అరుణ కు అభినందనలు తెలిపారు.ఈ సమావేశంలో ఎస్సీ ఉపకులాలా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గడ్డం కృష్ణయ్య,ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకుడు అచ్చంపేట వెంకటయ్య మాదిగ,ఎస్సీ ఉపకూలల జిల్లా అధ్యక్షుడు చల్ల వెంకటేష్,నారాయణపేట మండల బేడ బుడగ జంగం అధ్యక్షులు సిరిగిరి వెంకటేష్.సల్ల శ్రీను పళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలోనూ మున్నూరు కాపులు రానించాలి

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

జగిత్యాల జిల్లా ప్రతినిధి,జూన్9(మన సాక్షి)




మున్నూరు కాపులు సమాజ సేవలోనూ ముందుండి రాణించాలని, ప్రపంచ వ్యాప్తంగా ప్రజలకు నేడు అన్నం పెడుతున్నది రైతన్నలేనని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జగిత్యాలలో బి ఎల్ ఎన్ గార్డెన్ లో జరిగిన జిల్లా స్థాయి మున్నూరు కాపు కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ ఆత్మీయ సమావేశానికి ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపులు రైతులు గానే కాకుండా విద్యా, వైద్యం, ఉద్యోగ, కార్మిక, వ్యాపార రంగాలలోనూ ఉన్నారని తెలిపారు. వాటన్నిటి తో పాటు రైతులకు విద్యార్థులకు, పేదలకు, కార్మికులకు, ఇతరత్రా వర్గాల ఉపాధి కల్పనకు కావలసిన సేవలు, ప్రోత్సహాలు అందించి సమాజంలో మున్నూరు కాపులు రాణించాలని కోరారు.జగిత్యాల జిల్లాలో నేడు మున్నూరు కాపులు అంతా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం శుభ పరిణామం అన్నారు. నూతన కార్యవర్గానికి ఆయన శుభా కాంక్షలు తెలిపారు. మున్నూరు కాపుల అభ్యున్నతికి ఎల్లవేళలా తన సహాయ సహకారాలు వుంటాయని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహా సభ రాష్ట్ర అధ్యక్షులు మనికొండ వెంకటేశ్వర్, ప్రధాన కార్యదర్శి మంగళారపు లక్ష్మణ్ లు జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యులు ఒడ్నాల రాజశేఖర్, చిట్ల రమణ లతో పాటు జిల్లా కార్యవర్గాన్ని, జిల్లా సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జగిత్యాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత - సురేష్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ లు హాజరై ప్రసంగించారు. ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, బీర్ పూర్ ఎంపిపి మసర్తి రమేష్ లతో పాటు జిల్లా లోని కోరుట్ల, మెట్ పల్లి, రాయికల్, జగిత్యాల, ధర్మపురి పట్టణాలతో పాటు జిల్లాలోని ఇరవై మండలాల లోని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో మున్నూరు కాపు సంఘాల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కె ఎల్ ఎన్ విద్యార్థి కి ఐఐటీ అడ్వాన్స్ లో ర్యాంక్

మిర్యాలగూడ. జూన్ 09, మన సాక్షి:



మిర్యాలగూడ పట్టణంలోని కె ఎల్ ఎన్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థికి ఐఐటి అడ్వాన్సులో 1717 ర్యాంక్ లభించింది. ఐఐటి అడ్వాన్స్ ఫలితాల్లో కె ఎల్ ఎం విద్యార్థి శ్రవణ్ కుమార్ (246161320) 1717 ర్యాంక్ సాధించి నల్గొండ జిల్లాలో నే ఐఐటీ లో కె.ఎల్.ఎన్ మేటి అని నిరూపించారు.ఇంటర్ లో స్టేట్ ర్యాంక్ ల తో పాటు నీట్ ఐఐటీ వంటి పరీక్షల్లో జ్యాతియ స్థాయి రాంక్ లు సాధిస్తున్న ఏకైక సంస్థ కె.ఎల్.ఎన్ కళాశాల అని కరస్పాండెంట్ కిరణ్ కుమార్, డైరెక్టర్స్ నరేందర్ రెడ్డి, పి ఎల్ ఎన్ రెడ్డి, హనుమంత్ రెడ్డి లు తెలిపారు.

# పక్షుల కోసం కొత్త కాన్సెప్ట్ చాలా మంచి నిర్ణయం

## ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్

పెద్దపల్లి ధర్మారం జూన్ 9 (మన సాక్షి) ప్రతినిధి.

ధర్మపురి నియోజకవర్గంలోని పక్షుల కోసం. ఆహారం ఒక సైడు నీరు ఒక సైడ్ స్టాండ్. ను కొలముల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయించడం జరిగింది .ఇట్టి స్టాండ్లను ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ధర్మపురి నియోజకవర్గం పరిధిలో నేటి నుండి మేయింటినెన్స్ చూసుకునే ఆఫీస్ మరియు స్కూళ్లలో పెట్టడం జరుగుతుంది. ఇట్టి ప్రోగ్రాం పై కొలుముల దామోదర్ ఫౌండేషన్ యాదవ్ సందేశం పక్షుల కోసం సేవ చేసి వారు ఎవరైనా కోరితే వారికి కూడా ఇట్టి స్టాండ్లను. పంపిణీ చేస్తామని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో ఫౌండేషన్ ఇంచార్జి వేల్పుల నాగరాజు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గజ్వేల్,జూన్09,మనసాక్షి




ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల గజ్వేల్ 2003-04 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం గజ్వేల్ పట్టణంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సమ్మేళనంలో ఉపాధ్యాయులు కోదండరాములు శర్మ సార్ సంజీవరెడ్డి జయపాల్ రెడ్డి మరియు విద్యార్థులు వారి అనుభవాలు పంచుకున్నారు.ఉపాధ్యాయులను శాలువలు , మెమొంటోలతో పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ 20 ఏళ్ల తరువాత పూర్వ విద్యార్థులతో కలుసుకోని అప్పటి పాఠశాల జ్ఞాపకాలు గుర్తు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పదో తరగతి పూర్వ విద్యార్థుల తో ఉపాధ్యాయులు ఒకే చోటకు అందరం కలుసుకోవడం మంచి అనుభూతిని ఇస్తుందన్నారు.అమృతప్రాయంగా ఉంది.సిద్దిపేట జిల్లాలో మంచి ఫలితాల పేరు ఉండేది.పోటీతో ఇక్కడ చదువుకోవడానికి వచ్చేవారన్నారు.ఉన్నత స్థాయిలో ఉన్న తమ విద్యార్థులను చూసి చాలా గర్వముగా ఉందని ఉపాధ్యాయులు తెలిపారు. తమను గుర్తుంచుకొని మళ్ళీ ఈ కార్యక్రమనికి పిలిచినందుకు ఉపాధ్యాయులు ఆనందంగా ఉందని,భవిష్యత్ లో కూడా విద్యార్థినివిద్యార్థులు ఇలాగే ఐక్యమత్యముగా ఉండి తమ స్నేహం కొనసాగాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తెలుగు పండిత్ కోదండరాములు, సంజీవరెడ్డి,వెంకట్ రమణ శర్మ,జయపాల్ రెడ్డి,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అపూర్వ సమ్మేళనం...

## 43ఏళ్ల తర్వాత కలిసిన స్నేహితులు

**అందోలు, జూన్ 09,మనసాక్షి :**




బాల్యం మరువలేని జ్ఞాపకం.. వృత్తి, ఉద్యోగ, వ్యాపార రీత్యా ఏ స్థాయిలో ఉన్న చిన్ననాటి మిత్రులు కనిపిస్తే తెలియకుండానే చిన్నపిల్లలం అయిపోతాం.. 43 ఏళ్ల తర్వాత
జోగిపేట బాలుర ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1980 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 43 ఏళ్ల తర్వాత 35 మంది విద్యార్థులు ఒక్క చోట కలవడంలో వారి సంతోషం మాటల్లో చెప్పలేనది. హెదరాబాదు, జోగిపేట, సంగారెడ్డి మరియు సుదూర ప్రాంతాల నుండి సమయాన్ని కేటాయించి చిన్ననాటి స్నేహాన్ని మరవకుండా పెద్దసంఖ్యలో హాజరు కావడం విశేషం. పూర్వ స్నేహితులందరిని ఒక చోటికి రప్పించడంలో 1980 పూర్వ బ్యాచ్ మిత్రుల శ్రమను అభినందించకుండా ఉండలేకపోయారు. చందా శ్రీధర్, ఆచం ఆంజనేయులులు మిత్రులందరిని ఒకే వేదికమీదుకు తీసుకురావడం పట్ల అభినందించారు. సమావేశంలో మిత్రులందరు తమ పరిచయాన్ని చేసుకోవడంబడిలో చేసిన చిలిపి చేష్టలు, అల్లరి పనులు తలచుకుంటూ ఆనందంలో మునిగి తేలుతాం. ఆనందాల నవ్వులే వెల్లివిరిశాయి.
46 సంవత్సరాల క్రితం తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువుల అడ్రస్సులు సేకరించి ఒకే వేదిక పై వారిని ఏకం చేసి వారికి స్వాగతం పలికారు..అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరువేసుకుంటూ తాము చదువుకున్న పాఠశాల తీపి కబుర్లు,తమ అనుబంధాలను స్మరించుకున్నారు.తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు, కుటుంబ నేపథ్యాల విషయాల గురించి ఒకరికొకరు చెప్పుకుంటూ, సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ ఎంతో ఆనందోత్సాహాలతో గడిపారు. వారి కుటుంబ, వ్యాపార ఉద్యోగ, చేస్తున్న వత్తి విషయాలు, తమ పిల్లలు వారి చదువులు, ఉద్యోగాలు, వివాహాలు మొదలైన విషయాలన్నీ ఆత్మీయులైన అందరితో పంచుకోవడం, జోగిపేట హైస్కూల్ లో చదువుకున్నప్పటి తీపి జ్ఞాపకాలు, కొంటెపనులు, టీచర్ల మందలింపులు వీటన్నిటిని గుర్తుకు తెచ్చుకోవడం నేటి సమ్మేళనం పునఃస్మరణ గావించుకుందని పూర్వ విద్యార్థులు తెలిపారు.
–స్నేహం 1980 గ్రూపు ద్వారా సేవా కార్యక్రమాలు..స్నేహం 1980 గ్రూపు ద్వారా భవిష్యత్తులో చేపట్టాల్సిన సామాజిక సేవా కార్యక్రమాలు, ఇతర అంశాల గురించి సమావేశంలో చర్చించారు. అందరూ ముక్తకంఠంతో ఏకాభిప్రాయంగా ముందుగా చదువుకున్న పాఠశాలకు సేవ చేద్దామని, విద్యార్థులకు కావలసిన స్కూల్ బ్యాగులు లేదా పాఠశాలకు కావలసిన ఇతర అవసరాలను తీర్చడానికి తీర్మాణించారు. మిత్రులందరు ఒకే చోట భోజనం చేయడం ఎంతో సంతప్తినిచ్చిందని, మిత్రులందరూ గ్రూప్ ఫోటో తీసుకున్నారు. ఆకుల మాణయ్య, రంగ మురళీ, ప్రభాత్‌కుమార్, ఆంజనేయులు, కరుణాకర్, సప్తగిరి శేఖర్, రవీందర్, శ్రీధర్, ప్రభాకర్‌రెడ్డి, కాశ శ్రీధర్, జనార్దన్, లక్ష్మణాచారిలతో పాటు పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్వం ఇంజనీరింగ్ లో రీసెర్చ్ ప్రాజెక్ట్స్ పై అవగాహన సదస్సు



**మదనపల్లి, జూన్ 9, మన సాక్షి :**

మదనపల్లి దగ్గర అంగళ్లు నందు గల విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ నందు ఆదివారం రీసెర్చ్ ప్రాజెక్ట్స్ పై అవగాహన సదస్సు జరిగినది. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ టి రాధాకృష్ణ (ఏమరైటీస్ ప్రొఫెసర్ ఏఐసిటి, అడ్వైజర్ ఫర్ డిఆర్ డిఓ) పాల్గొన్నారు. పేపర్ పబ్లికేషన్స్ ఆవశ్యకత, పేటెంట్స్ సర్టిఫికేషన్, ఫండింగ్ ప్రాజెక్ట్స్ , ఏఐసిటి ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్, టెక్విప్ ప్రోగ్రామ్స్, న్యూక్లియర్ రీసెర్చ్ పండింగ్ ప్రాజెక్ట్స్ కు ఎలా అప్లై చేయాలి, వాటిని ఏ విధంగా పొందాలని అంశంపై సదస్సు జరిగినది. రీసెర్చ్ ప్రాజెక్ట్స్ కాలేజీకి వస్తే విద్యార్థులకు,కాలేజ్ అధ్యాపకుల కెరీర్ డెవలప్మెంట్ కు ఉపయోగపడుతుందని తెలియజేశారు. విద్యార్థులకు మరింత మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయవచ్చని తెలియజేశారు. విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ న్యాక్ గ్రేడ్ సాధించి మరియు 10 సంవత్సరాల అటానమస్ హెూదా సాధించినది, విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ నాణ్యమైన విద్య అందించుటకు ముందున్నదని విశ్వం ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. విద్య తో పాటు విద్యార్థులకు క్రీడలు మరియు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ పై అత్యధికంగా లేబరేటరీస్ ఏర్పాటు చేసి విద్యార్థులను టెక్నికల్ గా స్ట్రాంగ్ గా డెవలప్ చేసి వారికి మంచి అత్యధిక ప్యాకేజీలతో మంచి ఉద్యోగాలకు ఎన్నిక అయ్యేటట్లు చేస్తామని తెలిపారు.

## నకిలీ విత్తనాలు ఆరికట్టాలి

**నేలకొండపల్లి, జూన్ 9 మన సాక్షి:**



పల్లెలోకి వచ్చే నకిలీ విత్తనాలను అరికట్టాలని సీపీఐ మండల నాయకులు కాశిబోయిన అయోధ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...సీజన్ లో రైతులను మోసం చేసేందుకు వివిధ రకాల కంపెనీల కు చెందిన వారు వస్తుంటారని అన్నారు. వీరి పట్ల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులకు సాగు విధానాలు, విత్తన ఎంపిక తదితర విషయాల పై అవగాహన కల్పించాలని కోరారు. సబ్సీడీ పై అందించే యంత్రాలు, విత్తనాలు, ఎరువులు వెంటనే అందించే ఏర్పాట్లు చేయాలని కోరారు. ఏళ్ల తరబడి రైతులకు యంత్ర పరికరాలు – అందించటం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా వెంటనే యంత్ర "పరికరాలను ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. విత్తనాలు,ఎరువుల కుత్రిమ కొరత సృష్టించకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో సంఘం నాయకులు కె.భద్రమ్మ, కె.రమ్య తదితరులు పాల్గొన్నారు.

## అవధూత మఠం నూతన కమిటీ ఎన్నిక.

**అవధూత మఠం అభివృద్ధికి సైనికునిలా పనిచేస్తా. చింత జయప్రకాష్.**



**నారాయణపేట టౌన్, జూన్ 09 మనసాక్షి :-**

జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్ లో గల సద్గురు అవధూత నరసింహా స్వామి మఠం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు సద్గురు అవధూత నరసింహస్వామి మఠంఅభివృద్ధికి సైనికునిలా నిరంతరంపనిచేసి నిస్వార్ధ సేవలు అందిస్తానని చిన్న పెద్ద తారతమ్య బేధం చూపకుండా అందరి సూచనలతో మఠం అభివృద్ధి చేస్తా నని గురువు సేవా చేయడం తన బాగ్యంగా స్వీకరిస్తానని నూతనంగా ఎన్నికైన మఠం కమిటీ అధ్యక్షుడు చింత జయప్రకాశ్ అన్నారు. ఆదివారం సద్గురు అవధూత స్వామి మఠంలో మఠం నూతన కార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా చింత జయప్రష్ ఉపాధ్యక్షునిగా రామకృష్ణ కళ్యాణి, ప్రధాన కార్యదర్శి బాల్ చందర్ నాల్వార్, సహాయ కార్యదర్శి కిరణ్ లాండ్గే, కోశాదికారిగా అమిత్ కళ్యాణి తో పాటు 25మంది సభ్యులతో పాటు గౌరవ సలహా సభ్యులుగా దేవదత్త డగే, తిప్పణకళ్యాణి, కృష్ణ మోడిగి, అమర్ నాథ్ కళ్యాణి, సంగ నర్సిములు లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులచెత దత్తాత్రేయ చిల్లాల్ ప్రమాణ స్వీకారం చేయించారు.

## ఉచిత హెల్త్ క్యాంపులు ప్రజలకు దోహద పడుతాయి

**మేడిపల్లి, జూన్.09 (మన సాక్షి)**



ఉచితంగా హెల్త్ క్యాంపులు నిర్వహించడం వలన ప్రజల ఆరోగ్య సంరక్షణకు దోహదపడుతుందని మేడ్చల్ జిల్లా విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ సంఘం అధ్యక్షులు అన్నోజు కృష్ణచారి తెలిపారు.ఆదివారం పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిదిలోని విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ సంఘం జిల్లా కార్యాలయంలో సంఘంలోని లేబర్ కార్డు ఉన్న సభ్యుల కోసం సీఎస్ సీ హెల్త్ కేర్ సహకారంతో అధ్యక్షులు అన్నోజు కృష్ణ చారి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు అన్నోజు కృష్ణ చారి మాట్లాడుతూ లేబర్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా టెస్టులను చేసి ఆరోగ్య సమస్యలను తెలుసుకొని వారికి ఉచితంగా మందులు, ట్రీట్‌మెంట్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.ఈ క్యాంప్ రెండు రోజుల పాటు నిర్వహిస్తారని ఆదివారం సుమారు యాబై మంది వరకు పాల్గొన్నారని,ఈ రోజు కూడ నిర్వహించడం జరుగుతుంది కాబట్టి లేబర్ కార్డ్ ఉన్న ప్రతిఒక్కరు ఈ హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోని అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.సీఎస్ సీ హెల్త్ కేర్ యాజమాన్యానికి కృతజ్ఞతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎస్ సీ హెల్త్ కేర్ సభ్యులు సుజాత,కిరణ్,సంఘం ఉపాధ్యక్షులు వడ్ల యాదయ్య, ముమ్మాడి యాదగిరి చారి,అన్నోజు మధన చారి, బాణాల శ్రీనివాస్ చారి,తౌడోజు సోమాచారి,దొంతోజు సత్యనారాయణ,దొంతోజు ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**ఎండపల్లి ,జూన్ 09 మన సాక్షి**

ఎండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004–05 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.20 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు ఆత్మీయంగా పలుకరించుకుని విందు, వినోదాలతో సాయంత్రం వరకు సందడిగా గడిపారు.నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు.ఇదే విధంగా గురువుల బోధనలో చదువుకున్న విద్యార్జులందరు తమవంతుగా గురువులను గౌరవించి కృతాజ్ఞతాభివందనములు తెలియజేసే బాధ్యత ఉందన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు నాటి ఉపాధ్యాయులు బొడ్డు రామస్వామి, జక్కుల వసంత, లక్ష్మీరాజం, శ్రీరాముల బంగారయ్య లను పూర్వ విద్యార్థులు సన్మానించారు, ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన పద్మశాలి కమిటీ నియామకం

**జగిత్యాల జిల్లా ప్రతినిధి,జూన్9 (మన సాక్షి)**





మల్లాపూర్ మండల కేంద్రంలో ఆదివారం శ్రీ శివ భక్త మార్కండేయ పద్మశాలి సేవా సంఘ భవనంలో సంఘ సభ్యుల సమావేశం నిర్వహించి సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా నూతన అధ్యక్షులు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా రుద్ర రమేష్ , ఉపాధ్యక్షులుగా సంబారి ప్రశాంత్, కోశాధికారిగా రుద్ర రాజ్ కుమార్,దేవాలయ కమిటీ సభ్యులు గా తోట రవి ని పద్మశాలి సంఘ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు రుద్ర రమేష్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని రాబోవు రోజుల్లో సంఘ సభ్యులను ఏకతటిగా నడుపిస్తూ పద్మశాలి కులాన్ని బలోపేతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సంబారి శంకర్ ,మాజీ అధ్యక్షులు రుద్ర లక్ష్మీరాజం, దేవాలయ కమిటీమాజీ సభ్యులు గుజ్జేటి నర్సయ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పై నుంచి కిందపడి గీతా కార్మికుడు మృతి.

**రంగారెడ్డి జిల్లా,మాడ్గుల, జూన్ 09: మన సాక్షి:**



రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం కొలుకులపల్లి గ్రామానికి చెందిన గీతా కార్మికుడు ఉడుతల వెంకటయ్య గౌడ్ (45) ఆదివారం సాయంత్రం తాటి చెట్టు పైనుంచి ప్రమాదవశాత్తు కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. గీత వృత్తిలో భాగంగా ఆదివారం సాయంత్రం వెంకటయ్య గౌడ్ కొలుకులపల్లి శివారులోని వ్యవసాయ భూమిలో ఉన్న తాటిచెట్టు పైనుంచి కల్లు తీసే క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి జారి కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో వెంకటయ్య గౌడ్ తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. ఇది గమనించిన రైతులు, గీతా కార్మికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. మృతుడికి భార్య పార్వతమ్మ తో పాటు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. సంఘటన స్థలానికి వెంటనే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, స్థానిక ఎంపీటీసీ సభ్యులు బట్టు కిషన్ రెడ్డి చేరుకొని మృత దేహాన్ని పరిశీలించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంకటయ్య గౌడ్ మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలియ చేశారు.

## పిర్జాదిగూడలో ప్రతి సోమవారం "ప్రజావాణి"

**మేడిపల్లి, జూన్. 09(మన సాక్షి)**



**ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం**

**ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి**

**తుంగతుర్తి రవి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం శ్రీకారం చుట్టిన "ప్రజావాణి"కార్యక్రమం ప్రజాభవన్ లో విజయవంతంగా కొనసాగింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలకు ప్రజావాణిని అందుబాటులో తీసుకొచ్చేందుకు అన్ని మున్సిపల్ కార్యాలయాల్లో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పునః ప్రారంభం జరుగుతున్న నేపథ్యంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి మంత్రివర్గ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 01 వరకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో తమ అర్జీలను అందజేయాలని ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని తుంగతుర్తి రవి విజ్ఞప్తి చేశారు.

## జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షలలో మెరిసిన సింగపూర్ విద్యార్థి

**శంకర్‌పల్లి: జూన్ 09: (మన సాక్షి):**



జాతీయస్థాయిలో పేరుందిన విద్యాసంస్థల్లో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించేందుకు నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్డ పరీక్ష ఫలితాల్లో శంకర్‌పల్లి మున్సిపల్ సింగపూర్ వార్డుకు చెందిన మర్రి రోహిత్ రెడ్డి సత్తా చార్చాడు. నిన్న విడుదలైనటువంటి జేఈఈ అడ్వాన్స్ పరీక్ష ఫలితాల్లో రోహిత్ రెడ్డి 2672 ర్యాంకును సాధించాడు. సింగాపురం వార్డుకు చెందిన మర్రి అంజిరెడ్డి వరలక్ష్మి ల కుమారుడు జాతీయస్థాయిలో 2672 ర్యాంకు సాధించి అందర్నీ అబ్బురపరిచాడు. కూకట్పల్లి లోని శ్రీ చైతన్య ప్రతిభ క్యాంపస్ లో ద్వితీయ సంవత్సరం పూర్తి చేసి గత నెల లో జరిగిన జై అడ్వాన్సుడ్ పరీక్ష రాశాడు. ఇంటర్మీడియట్ లో 1000 మార్కులకు గాను 978 మార్కులు సాధించాడు. ఈ విధంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకు సంపాదించినందుకు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించడం జరిగింది. అలాగే కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు అభినందించడం జరిగింది.

## మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బీసీలకు కేటాయించాలి

### - బీసీ జేఏసీ డిమాండ్

**మిర్యాలగూడ టౌన్, జూన్ 09, మన సాక్షి:**



మిర్యాలగూడ మార్కెట్ కమిటి చైర్మన్ మహిళ జనరల్ అయినందున బీసీ మహిళకు మార్కెట్ చైర్మన్ పదవి కేటాయించాలని మిర్యాలగూడ బీసీ జేఏసీ డిమాండ్ చేసింది.ఆదివారం స్థానిక బీసీ భవన్ వద్ద బీసీ జెఎసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బిసి జెఎసి కన్వీనర్ మారం శ్రీనివాస్, అన్న బీమోజి నాగార్జున చారి, పగిడిమర్రి గోవర్ధన్, రాపోలు పరమేష్, రామకృష్ణ రాజు, మాట్లాడుతూ నామినేటెడ్ పదవుల్లో బీసీ లకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. తక్షణం బిసి కుల గణన చేపట్టాలని కోరారు.బీసీలకు సంబందించి సరైన లెక్కలు లేక బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు.మిర్యాలగూడ నియోజకవర్గంలో వ్యవసాయ మార్కెట్ 2007 ఏర్పడ్డ దగ్గర నుండి ఒక బీసీ మాత్రమే మార్కెట్ చైర్మన్ అయ్యాడని అన్నారు.ఇప్పటివరకు ఎక్కువ శాతం అగ్రకులాల నాయకులు మాత్రమే మార్కెట్ చైర్మన్ లు అయ్యారని,బీసీలు అన్ని రంగాలలో నష్టపోతున్నారు.ఈసారి మార్కెట్ చైర్మన్ బీసీలకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వాలు మారుతున్న కానీ బీసీలకు సముచిత న్యాయం జరగడం లేదని అరకొర పోస్టులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నాయని ఆరోపించారు.బీసీలకు అన్ని రంగాలలో సబ్సిడీ లోన్లు అప్లై చేసుకున్న వారికి తక్షణమే లోన్లు సాంక్షన్ చేసే విధంగా ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఈశ్వర చారి, కవిత, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్ణాల వెంకన్న యాదవ్, జయరాజు, రాయించు నరసింహా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోల సైదులు, టి ఎన్జీవో నాయకులు గంగపుత్ర సైదులు, రాష్ట్ర నాయకులు నాగవల్లి ఉపేందర్, అశోక్, అమృతం రవీందర్, నల్లగంతులను నాగభూషణం, గుడిపాటి కోటయ్య, చేగొండి మురళీధర్, తోట యోగేందర్, వెంకటేశ్వర్లు యాదవ్, గుంజ నాగేందర్, పట్టాభి, నేలపోలు సుబ్బారావు, హరికిషన్, భీమర్జున్, నాగేందర్, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలి



**సూర్యాపేట,జూన్ 09,మన సాక్షి:**

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఏడీ శైలజ, సెక్టోరియల్ ఆఫీసర్ వై రాంబాబులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర పాఠశాల వద్ద జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరుగుతుందన్నారు. బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించి విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ నుంచి పీఎస్ఆర్ సెంటర్ వరకు బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగరాణి, ఉదయశ్రీ, రేణుక, ఆంధ్రయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మన్నె లక్ష్మినర్సన్న ఆరోగ్యం బాగుందా

**- మాజీ ఎమ్మెల్యే గాదరి**



**అర్వపల్లి,జూన్ 9,మన సాక్షి:**

అర్వపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు మన్నె రేణుక భర్త సీనియర్ నాయకుడు, పాల సొసైటీ చైర్మన్గా సర్పంచిగా 15 సంవత్సరాలు పనిచేసిన మన్నె లక్ష్మి నరసయ్య ఆరోగ్య పరిస్థితులపై ఆదివారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అడిగి, తెలుసుకున్నారు.ఆదివారం లక్ష్మీ నరసయ్య పార్టీకి గ్రామానికి మండలానికి చేసిన సేవలు గాను అతని స్వగృహానికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ యాదవ్, మన్నే సింహాద్రి యాదవ్, సూర్యాపేట కార్పొరేటర్ బత్తుల లక్ష్మి జానీ యాదవ్, ల సమక్షంలో లక్ష్మీ నరసన్నతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జెడ్పిటిసి జి డీ బిక్షం, పొట్టేపాక సైదులు, పంది యుగంధర్, ఖమ్మం పాటి సాంబయ్య , మన్నే సింహాద్రి, మన్నె రాజు యాదవ్, బత్తుల జానీ యాదవ్ పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ సత్తా చూపించాలి. పగర్తి సుధాకర్



**నేలకొండపల్లి, జూన్ 9 మన సాక్షి:**

స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ సత్తా ను చూపించాలని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు... శాసనసభ, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలలో కార్యకర్తలు తీవ్రంగా కృషి చేశారని అన్నారు. ఇక రానున్న పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో గ్రామాలలో పార్టీ పట్టు సాధించాలని అన్నారు. గ్రామాలలో పర్యటించి ప్రజలు ఎదుర్కుంటున్న పలు సమస్యల ను తెలుసుకోవాలని అన్నారు. అన్ని పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసే స్థాయి కి నాయకులు, కార్యకర్తలు ఎదగాలని అన్నారు. కాంగ్రెస్ అమలు చేయని హామీల గురించి ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. స్థానిక సమస్యల పై పోరాటాలు -నిర్వహించాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా సిద్ధంగాఉండాలని అన్నారు అన్ని పార్టీలలో బీజేపీ జెండా ను ఎగరవేసేందుకుకార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు. మోడీ ని మూడో సారి ప్రధానమంత్రి ని చేసినందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలి.



**నేలకొండపల్లి, జూన్ 9 మన సాక్షి:**

కంప్యూటర్ ఉచిత శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని కొత్తకొత్తూరు మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ సూచించారు. మండల కేంద్రంలో శ్రీ శ్వేత కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రం ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రస్తుత పరిస్థితులలో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పని సరి గా మారిందని అన్నారు. నిరుద్యోగ యువత, విద్యార్థులు, గృహిణీలు, ఉద్యోగులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. తీసుకున్న కోర్స్ లు పూర్తైయిన తరువాత వారికి సర్టిఫికెట్ లు కూడ ఇస్తారని తెలిపారు. కంప్యూటర్ నేర్చుకుని స్వయం ఉపాధి కూడ పొందవచ్చునని పేర్కొన్నారు. ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు ముందుకు వచ్చిన నిర్వహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో -నేలకొండపల్లి మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్, నిర్వహకులుకిరణ్కుమార్ శ్వేత, గ్రామ పెద్దలు గపార్ కడియాల నగేష్, గోళ్ళలక్ష్మినారాయణ, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం

**అధికారులు తప్పక హాజరు కావాలి జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్**



**సూర్యాపేట కలెక్టరేట్, జూన్ 9 (మన సాక్షి ):**

సోమవారం నుండి జిల్లాలో ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఆదివారం నాడొక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన పార్లమెంట్, శాసన మండలి ఎన్నికలు ముగియడంతో ఎన్నికల సంఘం కోడ్ ఎత్తివేయడం జరిగిందని తెలిపారు. జిల్లాతో పాటు అన్ని మండలంలో తహశీల్దార్ కార్యాలయాల్లో సోమవారం నుండి ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా చేపట్టాలని సూచించారు ఇట్టి సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పక హాజరు కావాలని తెలిపారు.

# క్రికెట్ క్రీడాకారులకు బహుమతులు ప్రధానం



**చింతపల్లి,జూన్ 09,మన సాక్షి:**

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడడంతో పాటు, శారీరక దారు ఢ్యానికి ఎంతో దోహదపడతాయని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ వి టి పేర్కొన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని ఫోటోగ్రఫీ %జ% వీడియోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కొండలరావు డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన టోర్నమెంట్ క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ టోర్నమెంట్లో దేవరకొండ పట్టణం నుండి మూడు టీములు పాల్గొనగా అందులో ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షుడు మేదరి భాస్కర్ టీం విన్నర్ గా గెలవగా, రాంనర్స్ గా కర్నాటి నరేష్, సందీప్ టీం గెలుపొందారు. ఈ కార్యక్రమానికి స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ వీటి ముఖ్యఅతిథిగా పాల్గొని నిర్వహించిన టోర్నమెంట్లో గెలుపొందిన క్రికెట్ క్రీడాకాలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ను ప్రతి ఏటా ఫోటోగ్రఫీ %జ% వీడియోగ్రఫీ ఆధ్వర్యంలో స్నేహపూర్వకంగా నిర్వహించుకోవడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. దేవరకొండ పట్టణంల క్రీడాకారుల కోసం సరైన క్రీడా స్థలం లేక ఎంతో ఇబ్బందులకు గురవుతున్నామని ప్రభుత్వం గుర్తించి క్రీడా స్థలాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. క్రీడాకారులను, కళాకారులను దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రోత్సహిస్తూ అన్ని విధాలుగా ముందుకు తీసుకెళుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మేదరి భాస్కర్, ఉపాధ్యక్షులు సందీప్, ప్రధాన కార్యదర్శి సలీం, కోశాధికారి అల్లరి నరేష్, బాలరాజు, శివ, భాస్కర్, సంజీవ, జయరాములు, ఏ క్బాల్,రాము,జగదీశ్వర్, పాల్ రాజ్, గోపాల్, హరిబాబు, సాయి, చిన్న, రమేష్,నాగరాజు,కళ్యాణ్,, మహేష్, ప్రసాద్, మల్లేష్, ఫోటోగ్రాఫర్స్, క్రీడాకారులు తదితరులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గ్రూప్-1 పరీక్ష నిర్వహణ

**7734 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు**

**జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్**



**సూర్యాపేట,జూన్ 09,మన సాక్షి:**

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. ఆదివారం గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్షా నిర్వహణ నేపథ్యంలో స్థానిక ప్రతిభా జూనియర్ కళాశాల, శ్రీనిధి జూనియర్ కళాశాలను సందర్శించారు. కేంద్రాల్లో బయో మెట్రిక్ , అభ్యర్థుల హాజరు శాతం అలాగే పరీక్షల నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా నేపథ్యంలో సూర్యాపేట పట్టణంలో 32 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే పరీక్షా కేంద్రాల్లో ఎక్కడ కూడా అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టామని అన్నారు. జిల్లాలో 9725 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోగా పరీక్షలకు 7734 మంది హాజరు కాగా 1991 మంది గైరాజరు ఐ నారని అలాగే 79.53 శాతం హాజరు శాతం నమోదు అయినట్లు తెలిపారు. అందులకు ప్రత్యేక గదులు అలాగే వికలాంగులకు కింద ఫ్లోర్ లలో సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు.సూర్యాపేట నందు పరీక్షల నేపథ్యంలో ఉదయం సమయంలో సూర్యాపేట పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా హుజూర్ నగర్, కోదాడ, తుంగతుర్తి అలాగే తిరుమలగిరి నుండి ఆర్.టి. సి. బస్సు ల సదుపాయం కల్పించామని , అదేవిదంగా ఖమ్మం, నల్గొండ, మిర్యాలగూడెం అలాగే జనగాం నుండి కూడా సూర్యాపేటకు అభ్యర్థులు చేరుకునేలా బస్సు సౌకర్యం కల్పించామని ఈ సందర్భంగా తెలిపారు.అంతకు ముందు కలెక్టరేట్ లో స్టాంగ్ రూమ్ నుండి రూట్ల వారీగా

ప్రశ్నపత్రాల పంపిణీ ప్రక్రియను అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక, ఏ.ఎస్పీ నాగేశ్వర రావుతో కలసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ బి.ఎస్. లత, డిప్యూటీ సి.ఈ. ఓ శిరీష, రీజినల్ కో ఆర్డినేటర్ డా. వి. వెంకటేశులు, జిల్లా అధికారులు, సెక్టార్ అధికారులు, చీఫ్ సూపర్డెంట్లు , అబ్జర్వర్లు , పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసింది

**కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలి**

**గిరిజన బిడ్డలలో వెలుగునిచ్చిన ఇంద్రమ్మ రుణం తీర్చుకోలి**



**దేవరకొండ జూన్ 09 మనసాక్షి :**

దేవరకొండ పట్టణంలో ఐబీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకుడు కేతావత్ బాబురామ్ నాయక్ మరియు గిరిజన సంఘాల జేఏసీ నాయకులు అశోక్ రాథోడ్ కొర్ర లకపతి పాల్గొని.మాట్లాడుతూ గత పదివేలు టిఆర్ఎస్ ప్రభుత్వం లంబాడి సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తూ ఆర్థికంగా ఆర్థికంగా దెబ్బతీసి తండాలను గూడాలను ఎక్కడ కూడా అభివృద్ధి చేయకుండా ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను డబుల్ బెడ్ రూమ్ కి మరి కాళేశ్వరానికి కేటాయించుకుంటూ తీవ్ర అన్యాయం చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వానికి మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి ఫామ్ హౌస్ కి పంపిన ఘనత లంబాడి సామాజిక ఘనత వర్గానిది, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవాలి రిజర్వేషన్ ఇచ్చిన గిరిజన బిడ్డలలో వెలుగునిచ్చిన ఇంద్రమ్మ రుణం తీర్చుకోవాలని సామాజిక న్యాయం అనే నినాదంతో ప్రజాపాలన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని ఈరోజు రెడ్ల రాజ్యం చేస్తున్నాడని ఇతర పార్టీలనుంచి వచ్చిన వారికి ఎంపీ టికెట్లు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించి సామాజిక న్యాయాన్ని ఎక్కడ న్యాయం చేస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ ముఖ్యంగా మంత్రివర్గ విస్తారణలో లంబాడి సామాజిక వర్గానికి మొదటి విడతలో లంబాడి సామాజిక వర్గానికి మంత్రివర్గం దక్కకపోవడంలో లంబాడి సామాజిక వర్గం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది అయినప్పటికీ పార్లమెంట్ ఎన్నికల్లో 8 నియోజకవర్గాలు లంబాడి సామాజిక వర్గం ఎక్కడైతే ప్రభావితం ఉన్న ప్రాంతంలో అక్కడ మాత్రమే కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించాలని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక న్యాయం లో లంబాడి సామాజిక వర్గానికి మంత్రి పీఠం కేటాయించి లంబాడి సామాజికానికి న్యాయం చేయాలి . లేనియెడల పార్టీలకతీతంగా కుల సంఘాలు అన్నీ కలిసి కార్యక్రమం సిద్ధం చేసి కాంగ్రెస్ పార్టీ పై పోరాటం చేస్తామని గుర్తు చేస్తున్నాము హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కే గణేష్ నాయక్, నాగరాజు,, ఈ రమేష్,నందులాల్, సూర్య, బాలోజీ, రాజు, కిషన్, రాజు, నాగరాజు, రాజు పమార్, నరేష్, అఖిల్, మోహన్,నాగరాజు,శ్రీనివాస్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లాలో రెండు గంటలు విద్యుత్ అంతరాయం.

**నారాయణపేట టౌన్, జూన్09 మనసాక్షి :-**

నారాయణపేట జిల్లాలో వివిధ మండలాల కింద ఉన్న33/11 kv సబ్ స్టేషన్లు కు మరమ్మత్తుల కారణంగా సోమవారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంధని ఏడిఈ నందకిషోర్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.మరికల్ 33/11 కె.వి సబ్ స్టేషన్ పరిధిలోని మరికల్, అప్పంపల్లి, వెంకటాపూర్, ఎక్లాస్పూర్, మరియు కనమనూర్ గ్రామాలు,

ధన్వాడ 33/11 కె.వి సబ్ స్టేషన్ పరిధిలో ధన్వాడ ,గున్ముక్ల ,గోటూర్, మరియు కొండాపూర్ గ్రామాలు, నారాయణపేట రూరల్ 33/11 కె.విసబ్ స్టేషన్ పరిధిలోని సింగారం, అప్పంపల్లి, చిన్నచెట్రం, కొల్లంపల్లి, మరియు కోటకొండ గ్రామాలు,

ఉట్కూరు మండలం కింద నిడుగుర్తి 33/11 KVసబ్ స్టేషన్ కింద ఉన్న గ్రామాల లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని,

పైన తెలిపిన సబ్ స్టేషన్లకు విద్యుత్ సరఫరా ఉండద నీ తెలిపారు. వినియోగదారులు, వ్యాపారస్తులు, మరియు రైతులు, సహకరించగలరని కోరారు.



# విగ్రహావిష్కరణ

**చివ్వెంల, జూన్ 9 (మన సాక్షి ):**

మాజీ ఎస్ బిఐహెడ్ క్యాషియర్ దారావత్ భద్రయ్య చిరస్మరణీయుడని మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చివ్వెంల మండలం పాండ్య నాయక్ తండాలో ధరావత్ భద్రయ్య విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి భద్రయ్య ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. అనంతరం కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆయన వెంట రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, చివ్వెంల మండల మాజీ ఎంపీపీ వీరన్న నాయక్, ఆత్మకూర్ ఎస్ మాది జడ్పిటిసి సభ్యులు బానోతు రాజేష్ నాయక్, డిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్న మధుకర్ రెడ్డి, భద్రయ్య కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం

**చింతపల్లి,జూన్ 9,మన సాక్షి:**



ప్రపంచంలోని ఈ భూమండలంపై సమస్త జీవకోటి మానవ, పశుపక్షాదులు దైవ కృప రాదనతోనే జీవించగలు గుతున్నాయని వేద పండితులు చండి ఉపాసకు లు బ్రహ్మశ్రీ కొడకొండ్ల శ్రీరామ్ శరన్ శర్మ అన్నారు. ఆదివారం చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక షిరిడి సాయిబాబా మందిరంలో 17వ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని అంగరంగ వైభవంగా, అత్యంత కన్నుల పండుగ గత రెండు రోజుల నుండి స్వామివారి బ్రహ్మోత్సవాలను ఆలయ కమిటీ నిర్వాహకులు స్వామి వారి వేడుకలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఆదివారం బాబాకు అభిషేకం దీపారాధన, మంట ఆరాధనలు, మూలమంత్ర సంపుటి కారణ సహిత విజయ చాముండేశ్వరి హెూమం, పూర్ణాహుతి, సాయి నాధుడికి మహాబలాభిషేకం, అష్టోత్తర శత కలశాల మంత్రం జలములతో అభిషేకం శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం యాదాద్రి క్షేత్ర ప్రధాని అర్చక స్వాముల వేద మంత్ర పట్టణములతో, మంత్రోచ్ఛారణలతో స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేలాది మంది భక్త జల మధ్య కనులారా విందంగా భక్తిశ్రద్ధలతో జరిపించారు. ఈ సందర్భంగా యాదాద్రి ప్రధాన అర్చకులు వేద పండితులు భక్తులను ఉద్దేశించి వారు మాట్లాడారు. అన్ని జన్మలకంటే మానవ జన్మ ఎంతో ఉత్తమ మైనదని ఆ దైవ కృపారాధన తోనే మనకు మానవ జన్మ అదృష్టం కలిగిందన్నారు. భగవంతుడు మనకు కల్పించిన ఈ జన్మను సార్ధకత చేసుకునేందుకు నేటి సమాజంలో ప్రతి ఒక్క హిందువు హిందూ ధర్మాన్ని పరిరక్షించడంతో పాటు దైవ కార్యక్రమాలను కూడా ముందుకు తీసుకు వెళ్ళాలి అన్నారు. దైవభక్తి లేని అజ్ఞానులైన మూరు?లకు విజ్ఞానాన్ని కలిగించేందుకు ఇలాంటి బ్రహ్మోత్సవ కార్యక్రమాల నిర్వహణతో కళ్ళు తెరిపించవచ్చున్నారు. ఈ భూమండలంలోని శతకోటి జీవరాసులు దైవ సృష్టి తోనే నిర్మితం కాబడ్డాయన్నారు. అందుకోసం భగవంతుడు మనకు ఇచ్చిన ఈ మానవ జన్మ ఎంతో అదృష్ట దాకమన్నారు. సమాజంలోని ప్రతి మానవుడు దైవ సంకల్పంతో ముందుకు వెళ్లాలన్నారు. నేడు మనం జరుపుకునే శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం లోక కళ్యాణార్థం కోసమేనని జీవకోటి ప్రాణ పశుపక్షాదులు సుభిక్షంగా ఉండాలని ఈ కళ్యాణ మహోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కళ్యాణాన్ని మనమందరం కనులారా విందంగా తిలకించడం చేసుకున్న పుణ్యం అన్నారు. ఈ అదృష్టం మానవులకు తప్ప ఎవరికి దక్కదు అన్నారు. ఈ కళ్యాణ మహోత్సవ సందర్భంగా నందమాచారి, చంటి, గోవింద్ యాదగిరి, ఆలపించిన భక్తి పాటలు ఎంతగానో భక్తులను ఆకట్టుకున్నాయి, ఈ కళ్యాణ మహోత్సవ సందర్భంగా స్వామివారి తరపున కొందరు, అమ్మవారి తరుపున కొందరు పాల్గొని పట్టు వస్త్రాలు, ఆభరణాలు సమర్పించి స్వామివారి కల్యాణాన్ని జరిపించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు రుత్వికులకు,అర్చక స్వాములకు, వేద పండితులకు సన్మాన కార్యక్రమాలు అందించారు. ఈ సందర్భంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాలు హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్నగర్ ఆంధ్ర ప్రాంతం నుండి కూడా వేలాదిమంది సాయిబాబా భక్తులు హాజరై స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల ముఖ్య నాయకులు ఆలయ కమిటీ నిర్వాహకులు చైర్మన్ మంచి కంటి ధనంజయ, కోశాధికారి ఊరే కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, కుంభం పుల్లారెడ్డి, తడకమళ్ళ శ్రీనివాస్, వారి వారి దంపతులు ఉత్సవ కమిటీ సభ్యులు, వేద పండితులు, ఆలయ అర్చకులు భక్తజనులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ ప్రభంజనంతో గల్లంతైన వైఎస్సార్ సీపీ

## బడుగుబలహీనవర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

## చంద్రబాబు పాలనలో అభివృద్ధి పథం

**మదనపల్లె టౌన్, జూన్ 9, మన సాక్షి :**



రాష్ట్రంలో సునామీలా వీచిన టీడీపీ ప్రభంజనంతో ఒక్కసారిగా వైఎస్సార్ సీపీ తుడిచిపెట్టుకుపోయిందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో టీడీపీ ఘనవిజయానికి గుర్తుగా ఆంధ్రుల ఆరాధ్యదైవం, అభిమాననటుడు, పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహానికి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మాట్లాడుతూ.. టీడీపీ దెబ్బకు వైఎస్సార్ సీపీ అడ్రస్ గల్లంతైందన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9 నెలల్లో అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. బడుగు, బలహీనవర్గాల శ్రేయస్సుకు, అందరి జీవితాల్లో వెలుగులు తెచ్చేందుకు, సమానత్వాన్ని సాధించేందుకు అందరినీ కలుపుకుని మంచి పరిపాలన అందించే ఉద్దేశంతో ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. అదే స్ఫూర్తిని చంద్రబాబునాయుడు కొనసాగిస్తూ, నేడు బడుగు,బలహీనవర్గాల, పేద ప్రజల ఆశాజ్యోతిగా పనిచేస్తున్నారన్నారు. 14 ఏళ్లు రాష్ట్రముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన అనుభవం, పరిపాలన దక్షతను చూసిన ప్రజలు, మరో 5 ఏళ్లు పాలించేందుకు అవకాశం ఇచ్చారన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం తర్వాత రాష్ట్ర భవిష్యత్తు కోసం 33వేల ఎకరాల్లో రాష్ట్ర రాజధాని, బీసీల కోసం ప్రత్యేక చట్టం, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీల కోసం ప్రత్యేక మేనిఫెస్టో తీసుకువచ్చి అందరి శ్రేయస్సు, సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తారన్నారు. ఎన్నికల కోడ్ ఈనెల 6వ తేదీ వరకు ఉన్నందున, ప్రస్తుతం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, నివాళులు అర్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్, నాయకులు నాదెళ్ల విద్యాసాగర్, ఆర్.నీలకంఠ, మోడెం సిద్ధప్ప, బాబునాయుడు, పులిమహాలక్ష్మి, రాధ, తదితరులు పాల్గొన్నారు.

# అక్షర యోధుడు రామోజీరావు

## - సంతాపం తెలిపిన జర్నలిస్టులు

**సూర్యాపేట,జూన్ 9,మన సాక్షి:**



ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు అకాల మరణం పత్రికా రంగానికి తీరని లోటని వివిధ హెూదాల్లో పని చేస్తున్న సూర్యాపేట జర్నలిస్టులు అన్నారు.ఆయన మృతి పట్ల ఆదివారం జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ వద్ద రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సంధర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ బహు ముఖ ప్రజ్ఞాశాలిగా రామోజీరావు గుర్తింపు పొందారని అన్నారు.ఆయన ఏర్పాటు చేసిన అనేక సంస్థల్లో ఎంతో మందికి ఉపాధి కల్పించారని కొనియాడారు.ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనవని,అందుకే జర్నలిజం దిక్సూచి రామోజీరావు అని కొనియాడారు.పత్రికా రంగాల్లో రామోజీ రావు ఒక లెజెండ్ గా నిలిచిపోయారనీ గుర్తు చేశారు. అనంతరం రామోజీరావు ఆత్మశాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. సంతాపం ప్రకటించిన వారిలో వజ్జే వీరయ్య యాదవ్,గుండా శ్రీనివాస్ గుప్తా,చల్లా చంద్రశేఖర్, బంటు కృష్ణ,బుక్క రాంబాబు, ఊటుకూరి రవీందర్,రాపర్తి మహేష్,కందుకూరి యాదగిరి,బత్తుల మారయ్య, బత్తుల మల్లికార్జున్,రెబ్బ విజయ్,గుణగంటి సురేష్, నజీర్,వెంకటయ్య,గట్టు అశోక్, శ్రీనివాస్,నాగేందర్,బ్రహ్మ చారి,సైదులు,శంకర్,శ్రవణ్,రామాచారి,బాచి తదితరులు ఉన్నారు.

# జిల్లాలో గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతం

## - జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

**నల్లగొండ, జూన్ 9, మన సాక్షి:**





నల్గొండ జిల్లాలో ఆదివారం నిర్వహించిన గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు. పరీక్షల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని, అన్ని పరీక్ష కేంద్రాలలో పరీక్షలు సవ్యంగా జరిగాయని ఆమె తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష మధ్యాహ్నం 1:00గంటకు ముగిసిందని చెప్పారు జిల్లాలో గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షకు 47 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా,పరీక్షలు రాసేందుకు జిల్లా నుండి 16,899 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, పరీక్షకు 13616 మంది హాజరయ్యారని, 3283 మంది గైర్హాజరయ్యారని, పరీక్షకు హాజరైన వారి శాతం 80.57 గా ఉన్నట్లు ఆమె వెల్లడించారు. పరీక్షల సక్రమ నిర్వహణకు గాను తనతో పాటు ,జిల్లా ఎస్పీ చందన దీప్తి బందోబస్తును పర్యవేక్షించారని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అలాగే జిల్లాలోని సీనియర్ అధికారులు సైతం పరీక్షలను పర్యవేక్షించినట్లు తెలిపారు. గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సవ్యంగా నిర్వహించినందుకు గాను ఆమె అధికారులను ,సిబ్బందిని అభినందించారు .గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు ప్రారంభమైన వెంటనే ఉదయం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి లో ఉన్న ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్షల నిర్వహణను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలో కల్పించిన సౌకర్యాలు ,హాజరైన అభ్యర్థులు, గైర్హాజరైన వారి వివరాలు, ఇతర వివరాలను పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాన్ని సైతం తనిఖీ చేశారు. ఆ పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్ తో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా దేవరకొండ రోడ్ లో ఉన్న సందీప్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని, అలాగే సెయింట్ ఆల్ఫాన్సస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్ -1 పరీక్ష కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర తనిఖీ చేసి గ్రూప్ -1 పరీక్షలను పర్యవేక్షించారు.

# పరీక్షా కేంద్రాల పరిశీలన

## - అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక

**సూర్యాపేట,జూన్ 09,మన సాక్షి:**




గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ నేపథ్యంలో స్థానిక ఏ.వి.ఎం ఉన్నత పాఠశాల, సిద్ధార్థ హైస్కూల్ అలాగే స్పందన డిగ్రీ అండ్ పి.జి కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూర్యాపేట నందు ఏర్పాటు చేసిన కేంద్రాల్లో పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టినామని అన్నారు. కేంద్రాల్లో బయో మెట్రిక్, హాజరు శాతం, గైరుహాజరు వివరాలు అలాగే మెడికల్ స్టాల్స్ ను, అభ్యర్థుల పరీక్షా నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సి.ఈ. ఓ శిరీష, జిల్లా అధికారులు, సెక్టార్ అధికారులు, చీఫ్ సూపర్డెంట్లు , అబ్జర్వర్లు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలుడికి ఆర్థిక సహాయం చేసిన యువకులు

**అర్వపల్లి,జూన్ 9,మన సాక్షి:**



మండల కేంద్రంలోని దేవాలయ ప్రాంగణంలో ఆటలాడుకుంటున్న బాలుడికి విద్యుత్ షాక్ తగిలి తీవ్ర గాయాలు కావడంతో గ్రామస్తులు యువకులు స్వచ్ఛందంగా ఆర్థిక సహకారం అందించగలరు మండల కేంద్రంలో జరిగింది.గత నెలలో వెలుగు చంద్రశేఖర్ పెద్ద కొడుకు వెలుగు ఉ త్తం కుమార్ ముదిరాజ్ కరెంట్ షాక్ తో తీవ్ర గాయాలయి హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. వెలుగు శేఖర్ ముదిరాజ్ నిరుపేద కావడంతో గ్రామస్తులు యువకులు స్వచ్ఛందంగా 20వేల రూపాయల వరకు పోగుచేసుకొని ఉ త్తం కుమార్ చికిత్స నిమిత్తం ఈరోజు అందించినట్లు తెలిపారు. సాటి మనిషి ఆరోగ్యం బాగా లేకపోతే స్వచ్ఛందంగా ఆదుకోవాలని కోరారు. హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న బాధితునికి దయగల వారు సహాయం చేయాలని కోరారు



# తడ్కల్ లో బిజెపి శ్రేణులు సంబరాలు ..!

**కంగ్టి, జూన్ 09, మన సాక్షి :-**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల తడ్కల్ గ్రామంలో బిజెపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మూడు సార్లు ముఖ్యమంత్రిగా, మూడో మారు ప్రధానిగా పదవి బాధ్యతలు చేపడుతున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారం, 292 ఎంపీలు మెజార్టీతో గెలవడం పట్ల బిజెపి కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. తడ్కల్ చత్రపతి శివాజీ విగ్రహం వద్ద ఏర్పాటు బిజెపి జెండాను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం తడ్కల్ గ్రామంలో ఆనందంగా టపాసులు కాల్చి మిఠాయి పంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో దత్తు సెట్, సుబాన్ రావు పాటిల్, గోపాల్ రావు పాటిల్ ,సత్యనారాయణ, రమేష్ గౌడ్, కటికే రాజు, మొగులయ్య ,ముప్పిడి సాయిలు, ఆంజనేయులు, రాజ్ కుమార్, రెడ్డి మోహన్, రెడ్డి మహేష్, మంగళి శంకర్, కమ్మరి నరేందర్, బంజ గుండప్ప,బంజ రాజు, మాదిగి భీమయ్య, సంతోష్,యువజన సంఘాల నాయకులు బిజెపి అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిని కలిసిన ఎంపీ రఘువీర్ రెడ్డి

**చింతపల్లి,జూన్ 09,మన సాక్షి:**




నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థిగా దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల 59 వేల పైచిలుకు మెజార్టీతో ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన కుందూరు రఘువీర్ రెడ్డి ఆదివారం ఢిల్లీలో మొట్టమొదటి సారిగా జాతీయ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె సి వేణుగోపాల్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కేసి వేణుగోపాల్ కుందూర్ రఘువీర్ రెడ్డిని అభినందించారు. అనంతరం వారు నల్లగొండ జిల్లా సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపు నుండి తీన్మార్ మల్లన్నను కూడా గెలిపించుకున్నట్లు వివరించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిని కలిసిన వారిలో పలువురు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కూడా పాల్గొన్నారు.

# అంగళ్లులో ఓంటె అదృశ్యం..!!

## - ఆచూకీ చెబితే పారితోషికం

**మదనపల్లి, జూన్ 9, మన సాక్షి :**



ఓంటెను ఎడాది ఓడ అంటారు.. అంత పెద్దగా ఉంటుంది. ఇలాంటి ఓంటెను కూడా దొంగలించిన అరుదైన విచిత్రకర సంఘటన అన్నమయ్య జిల్లా కురబలకోట మండలంలో ఆదివారం జరిగింది. స్థానికుల కథనం మేరకు..త్వరలో జరగబోయే బక్రీద్ కు అంగళ్లుకు చెందిన కొందరు 12 రోజుల క్రితం రూ.1.25 లక్షలతో ఓంటెను కొన్నారు. పరిసర ప్రాంతాల్లో మేపుతూ రాత్రి వేళ ఇంటి వద్ద కట్టేసేవారు. ఆదివారం వేకువ జామున లేచి చూస్తే ఓంటె కన్పించలేదు. తాడు తెంపుకుని బయటకు వెళ్లిందోమోనని తొలుత బావించాడు. స్థానికంగా వెతికినా కన్పించలేదు. ఆరోజు ఉదయం నుండి సాయంత్రం వరకే కాకుండా రాత్రి పొద్దుపోయే వరకు కూడా బృందంగా అంతటా గాలించారు. పరిసర ప్రాంతాలు జల్లెడ పట్టినంత పనిచేశారు. సమీపంలోని గుట్ట పరివాహక ప్రాంతాల్లో కూడా వాగులు వంకలు చూశారు. ఎక్కడా ఆచూకీ కన్పించలేదు. గుర్తు తెలియని వారు ఎవరైనా తోలుకెళ్లి ఉండవచ్చని భావిస్తున్నారు. పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు కూడా పరిశీలించారు. ఓంటె జాడ మాత్రం కన్పించలేదు. అంగళ్లు సమీపంలోని కనసానివారిపల్లె నుండి మదనపల్లెకు కొత్తగా వేస్తున్న బైపాస్ రోడ్డు మీదుగా దీనిని తోలి కెళ్ళి నాన్న వాళ్ళు అడుగులు కనిపించాయి. కొంత దూరం తర్వాత వాహనంలో దీనిని తరలించుకుపోయి ఉండవచ్చని భావిస్తున్నారు. సాధారణంగా ఏనుగులు, ఒంటెలు లాంటి వాటిని చోరీ చేయడం ఆషామాషీ కాదు.కష్టంతో పాటు సాహసంతో కూడుకున్న పని. అలాంటిది అంగళ్లులో ఆదివారం ఏకంగా ఓంటేనే చోరీ చేశారంటే వారెంత ఘనులో అర్థం చేసుకోవచ్చు. ఓంటె ఆచూకీ తెలిస్తే 8978126623 మొబైల్ నెంబర్ కు సమాచారం ఇస్తే తగిన పారితోషికం ఇస్తామని తెలిపారు.